క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జగిత్యాలరూరల్: గొల్లపల్లి 33/11 కేవీ ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా లక్ష్మీపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఏఈ సుందర్ తెలిపారు. లక్ష్మీపూర్, జాబితాపూర్, ధర్మారం, తిమ్మాపూర్, రఘురాముల కోట గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారని, ఇందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీల్లో ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల డైరెక్టర్

జగిత్యాల: జిల్లాకేంద్రంలోని జ్యోతి హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీల్లో ప్రతిభ చూపి పతకాలు సాధించారని పాఠశాల డైరెక్టర్ హరిచరణ్‌రావు తెలిపారు. బాలికల విభాగంలో శరణ్య, సంజన, మధుప్రియ, రాగిని, బాలుర విభాగంలో రోహిత్, విశ్వరోహణ్, తాహిద్ ప్రతిభచాటి పతకాలు సాధించారన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు శ్రీధర్‌రావు, మౌనికరావు, అజిత, గౌతమ్, నిఖిల్, సుభాష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక


పార్టీలో చేరిన నాయకులు

గొల్లపల్లి: మండలంలోని చిల్వాకోడూర్‌కు చెందిన సుమారు 30 మంది గురువారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షుడు ఓరగంటి రాజయ్య, సుంకె అబ్బ రాజయ్య, లచ్చయ్య, కుందూరి రవి, ఓరగంటి శంకరయ్య, మండల తిరుపతితోపాటు పలువురు కాంగ్రెస్‌లో చేరారు. వీరికి నిశాంత్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ సత్యనారాయణ గౌడ్, మాజీ ఎంపీటీసీ తిరుపతి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజ్జు, గ్రామశాఖ అధ్యక్షుడు గుండి కొమురయ్య, యూత్ ప్రెసిడెంట్ వేణు, వైస్ ప్రెసిడెంట్ సూరి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గంగయ్య, యూత్ నాయకులు అశోక్, లచ్చయ్య, గొల్లపల్లి టౌన్ అధ్యక్షుడు నేరెళ్ల మహేశ్, నల్ల విక్రమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల: ఈనెల 9న హైదరాబాద్ ఉస్మానియా క్యాంపస్‌లో ధర్మసమాజ్ ప్రోగ్రాం స్టూడెంట్స్ వింగ్ ఆవిర్భావ సభ నిర్వహిస్తున్నట్లు డీఎస్పీ విద్యార్థి విభాగం నాయకులు తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. నాయకులు నరేశ్, మైథిలి, మానస, గంగాధర్, ఉపేంద్ర, రాకేశ్, కృష్ణ పాల్గొన్నారు.

ఎన్‌ఎస్వీలో ఫ్రెషర్స్‌డే వేడుకలు


నృత్యం చేస్తున్న విద్యార్థినులు

జగిత్యాల: సైన్స్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని ఎన్‌ఎస్వీ డిగ్రీ కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ అన్నారు. గురువారం కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్‌డే వేడుకలకు ఆయన హాజరై మాట్లాడారు. అనంతరం విద్యార్థుల సైన్స్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డైరెక్టర్ నరేశ్, మహిళా కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున్, మునీందర్ రెడ్డి, రాజేందర్ పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతు చేపట్టాలి


తెగిన రోడ్డును పరిశీలిస్తున్న తిరుపతి

రాయికల్: ఇటీవల కురిసిన వర్షాలతో తెగిపోయిన రోడ్లకు మరమ్మతు పనులు చేపట్టాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల తిరుపతి డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని వీరాపూర్ నుంచి రాయికల్ వరకు, వీరాపూర్ నుంచి రామాజీపేట రోడ్డు వరకు వర్షాలకు తెగిపోయి మూడు నెలలు గడుస్తున్నా ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రమాదాలు జరగకుండా వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలన్నారు. ఆయనవెంట గ్రామ అధ్యక్షుడు మ్యాడ రాజేశం తదితరులున్నారు.

కలగానే డబుల్ రోడ్డు నిర్మాణం

- శంకుస్థాపన చేసి ఏళ్లు గడిచినా పూర్తికాని మోత్కురావుపేట – చందుర్తి ఫారెస్ట్ రోడ్డు నిర్మాణం
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు
- త్వరగా పూర్తిచేయాలని విజ్ఞప్తి


చందుర్తి - మోత్కురావుపేట రోడ్డు

మేడిపెల్లి: మోత్కురావుపేట – చందుర్తి ఫారెస్ట్ డబుల్ రోడ్డు నిర్మాణం కలగానే మిగిలిపోతోంది. 2009లో నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా ఉమ్మడి మేడిపెల్లి, కథలాపూర్ మండలాలను వేములవాడ నియోజకవర్గంలో చేర్చారు. మోత్కురావుపేట – చందుర్తి ఫారెస్ట్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపడతామని 2009లో వేములవాడ ఎమ్మెల్యే రమేశ్‌బాబు హామీఇచ్చారు. 2017 డిసెంబర్ 5న రూ.19కోట్ల 75 లక్షల వ్యయంతో రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. నియోజకవర్గ కేంద్రానికి వెళ్లాలంటే ప్రధానంగా ఈరోడ్డే కీలకం. పనుల్లో జాప్యంతో భీమారం, మేడిపెల్లి, రాయికల్, అలాగే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి రాజన్న దర్శనానికి వచ్చే వారు జగిత్యాల, కోరుట్ల నుంచి రావాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ రోడ్డు నిర్మాణం పూర్తిచేయాలని గతంలో ప్రతిపక్షాలు బైక్ ర్యాలీలు, పాదయాత్రలు, ధర్నాలు కూడా చేపట్టారు. అయినా అనుమతులు లేని కారణంతో పనులు ఆగిపోయాయి. ఇప్పుడు మేడిపెల్లి నుంచి దేశాయిపేట పెద్దమ్మ ఆలయం వరకు డబుల్ రోడ్డు పనులు జరుగుతుండగా, అక్కడి నుంచి మోత్కురావుపేట వరకు సింగిల్‌లైన్ రోడ్డు పనులు పూర్తయ్యాయి. అటు చందుర్తి వైపు ఇటు మోత్కురావుపేట వైపు డబుల్ రోడ్డు పూర్తికాగా ఇంకా సుమారు నాలుగు కిలోమీటర్ల మేర ఫారెస్ట్ రోడ్డు పనులు చేపట్టాల్సి ఉంది. ఈరోడ్డు నిర్మాణం పూర్తయితే భీమారం, మేడిపెల్లి మండలాల ప్రజలకు రవాణా కష్టాలు తీరుతాయి. మళ్లీ ఎన్నికలు సమీపిస్తున్నాయని, ఈసారైనా రోడ్డు పనులు పూర్తవుతాయా లేదా అన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. త్వరగా రోడ్డు పనులు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

మరింత చేరువగా బ్యాంకు సేవలు

- ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు
- కేడీసీసీ బ్యాంకు భవన నిర్మాణానికి భూమి పూజ


భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

కోరుట్ల, కోరుట్ల రూరల్ : కేడీసీసీ బ్యాంకు సేవలను రైతులకు మరింత చేరువ చేసేందుకే ప్రభుత్వం పక్కా భవనాలు చేపడుతుందని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు అన్నారు. పట్టణంలోని కల్లూర్ రోడ్డులో కేడీసీసీ బ్యాంకు నూతన భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులకు బ్యాంకు సేవలు విస్తరించేందుకు నూతన భవనాల నిర్మాణం చేపడుతున్నామన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు డీసీఎంఎస్ ద్వారా సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా రైతుబంధు అధ్యక్షుడు చీటి వెంకట్రావు, ఎంపీపీ తోట నారాయణ, జిల్లా సర్పంచుల ఫోరం గౌరవ అధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, కేడీసీసీ బ్యాంకు సీఈవో సత్యనారాయణ, బ్యాంక్ మేనేజర్ అబ్దుల్ మున్వర్ అలీ, సింగిల్‌విండో చైర్మన్లు సింగిరెడ్డి నర్సారెడ్డి, ఎలిశెట్టి భూమారెడ్డి, జగన్‌మోహన్ రా వు, బండి భూమయ్య, గడ్డం ఆదిరెడ్డి, సాయిరెడ్డి, సీఈఓలు, డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డలకు కానుకగా బతుకమ్మ చీరలు


బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న మహిపాల్ రెడ్డి


పెగడపల్లి : సుద్దపల్లిలో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో పుల్లయ్య

జగిత్యాలరూరల్: ఆడబిడ్డలకు తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ చీరలను కానుకగా అందిస్తోందని సింగిల్‌విండో చైర్మన్ మహిపాల్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మోరపల్లిలో మహిళలకు బతుకమ్మ చీరెలు, యువకులకు క్రీడాసామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బొల్లె సత్తమ్మ, ఉపసర్పంచ్ రాంమోహన్, నాయకులు రాజిరెడ్డి, తిరుపతి, లింగన్న, దేవయ్య, లక్ష్మణ్, గంగారావు పాల్గొన్నారు.

కలిగోటలో..

కథలాపూర్: మండలంలోని కలిగోటలో బతుకమ్మ చీరెల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీపీ జవ్వాజి రేవతి ప్రారంభించారు. మండలానికి 16 వేల బతుకమ్మ చీరెలు వచ్చినట్లు తెలిపారు. అన్నిగ్రామాల్లో రెండ్రోజుల్లో పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో గంగాధర్, సర్పంచ్ సరోజ, ఎంపీటీసీ గంగం దేవేంద్ర, కార్యదర్శి రాజశేఖర్ పాల్గొన్నారు.

సుద్దపల్లిలో

పెగడపల్లి: మండలంలోని పలుగ్రామాల మహిళలకు సర్పంచుల ఆధ్వర్యంలో బతుకమ్మ చీరెలు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో పుల్లయ్య తెలిపారు. సుద్దపల్లి, ఏడు మోటలపల్లి, ఆరవెల్లి, నామాపూర్ తదితర గ్రామాల్లో పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. మండలవ్యాప్తంగా 17,555 చీరెలు అవసరముండగా మొదటి విడుతగా 10,500 చీరెలు వచ్చినట్లు తెలిపారు. సర్పంచులు లక్ష్మణ్, రవినాయక్, హారిక, కరుణాకర్ రెడ్డి, ఎంపీటీసీలు విజయలక్ష్మి, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

సంగెంలో..

కోరుట్ల రూరల్: మండలంలోని సంగెం గ్రామంలో మహిళలకు బతుకమ్మ చీరలను గురువారం జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చీటి వెంకట్రావు, వైస్ ఎంపీపీ చీటి స్వరూపారాణి, సర్పంచ్ చెప్యాల నర్సయ్య పంపిణీ చేశారు. పేదింటి మహిళలు ఆత్మగౌరవంతో ఉండేందుకే ప్రభుత్వం ఏటా బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఉపసర్పంచ్ శనిగారపు సాగరికా, రైతుబంధు సమితి గ్రామ శాఖ అధ్యక్షుడు సుధవేణి భూమయ్య, కార్యదర్శి శ్రీకాంత్, కారోబార్ అనిల్, వార్డు సభ్యులు, రాజు, దేవయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ మోహన్‌రెడ్డి, జలేందర్, తదితరులు పాల్గొన్నారు.

వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

మల్లాపూర్: అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని పీసీసీ సభ్యుడు, నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. మండలకేంద్రంతోపాటు సిరిపూర్, రాఘవపేట గ్రామాల్లో గురువారం పర్యటించిన ఆయన ధర్మపురి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణారావుతో కలిసి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్రాల్లో మార్పు కోసం ప్రజలంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, గ్యారంటీ పథకాలు ప్రజలను ఆలోచింపజేస్తున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపునకు నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ఇటీవల గాయపడిన ప్యాక్స్ చైర్మన్ క్యాతం మల్లారెడ్డిని, మల్లాపూర్‌కు చెందిన అల్లూరి వెంకటరెడ్డి చనిపోగా.. ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. మాజీ జెడ్పీటీసీ ఎలాల జలపతిరెడ్డి, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు పూండ్ర శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ సుంకేటి నారాయణరెడ్డి, నాయకులు ఉన్నారు.

పేదల పక్షపాతి 'కాకా'


ధర్మపురి: చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

కోరుట్ల: పేదల కోసం తన జీవితాన్ని ధారపోసిన గొప్ప వ్యక్తి గడ్డం వెంకటస్వామి అని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు. గురువారం కాకా 94వ జయంతి సందర్భంగా స్థానిక జువ్వాడి భవన్‌లో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ గౌడ్, ఉపాధ్యక్షుడు ఎంఏ నయీం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, రిజ్వాన్, రాజేష్, షోయబ్, తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి : మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి (కాకా) జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలో గాంధీ విగ్రహం వద్ద బీజేపీ ఆధ్వర్యంలో కాకా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. బీజేపీ పట్టణశాఖ అధ్యక్షుడు లవణ్‌కుమార్, జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, నాయకులు ఆకుల శ్రీనివాస్, దొనకొండ నరేశ్, గాజు భాస్కర్, స్తంభంకాడి శ్యామ్ తదితరులున్నారు.

పెరికలు రాజకీయాల్లో ముందుండాలి


మాట్లాడుతున్న విజయ్‌కుమార్

జగిత్యాలరూరల్: పెరిక కులస్తులు రాజకీయాల్లో ముందుండాలని రాష్ట్ర పెరిక సంఘం హైదరాబాద్ కోకాపేట భవన నిర్మాణ కమిటీ చైర్మన్ గటికె విజయ్‌కుమార్ అన్నారు. గురువారం జగిత్యాల అర్బన్ మండలం పెర్కపల్లి శివారులో భాగ్యరాజ్ ఫంక్షన్‌హాల్‌లో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర పెరిక సంఘం అధ్యక్షుడు మద్ద లింగయ్య ఆదేశాల మేరకు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత జిల్లా ఎన్నికలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అప్పటివరకు ఎన్నికల అధికారి అంకతి లింగారెడ్డి జిల్లా కన్వీనర్‌గా కొనసాగుతారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు విజయ్‌కుమార్, గాండ్ల రాములు, వెంకటయ్య, ఆనంద్, శ్రీనివాస్, చంద్రశేఖర్, అంకతి గంగాధర్, బాలముకుందం, లక్ష్మణ్, అంకతి భరత్‌కుమార్, తదితురులు పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేయాలి


వినతిపత్రం అందజేస్తున్న ప్రతినిధులు

కథలాపూర్: మండలంలోని పెగ్గెర్లలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిమ ఫౌండేషన్ ప్రతినిధి, బీజేపీ నేత చెన్నమనేని వికాస్‌రావును గ్రామ ప్రతినిధులు గురువారం విన్నవించారు. ప్రజలకు శుద్ధమైన జలం అందించేందుకు చొరవ చూపాలని కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎడ్మల వినోద్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పాల్తెపు గంగారాం, నాయకులు గన్నారపు గంగాధర్, గంగమల్లయ్య, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

మల్లాపూర్: రెడ్డిల సంక్షేమానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సంఘం జిల్లా నాయకులు గోపిడి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో రెడ్డి సంఘం సభ్యులతో సమావేశమయ్యారు. రెడ్డిలకు ఇచ్చిన హామీలను సీఎం కేసీఆర్ అమలు చేయాలన్నారు. పూండ్ర శ్రీనివాస్‌రెడ్డి, బద్దం శ్రీనివాస్‌రెడ్డి, క్యాతం శ్రీనివాస్‌రెడ్డి, బద్దం శ్రీనివాస్‌రెడ్డి, వేంపేట లక్ష్మారెడ్డి, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేత

ధర్మపురి : శ్రీ లక్ష్మీ నరసింహ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు రెండు నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులు అందజేశారు. ధర్మపురిలోని నక్కలపేట రూట్‌లోని ఇందిరమ్మ కాలనీకి చెందిన దివిటి సురేశ్, బోయవాడకు చెందిన బాణాల తిరుపతి, కొమురెల్లి పుల్లమ్మ, హన్మాన్ వాడలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన కలమడుగు బక్కయ్య దంపతుల కుటుంబాలకు నిత్యావసరవస్తువులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సేవాసంస్థ సభ్యులు పప్పుల శ్రీనివాస్, రంగు లక్ష్మీ నరహరి, తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి ఆత్మీయ సమ్మేళనానికి తరలిన నాయకులు



జగిత్యాలరూరల్: మేడిపల్లి మండలకేంద్రంలో జరిగిన రెడ్డి ఆత్మీయ సమ్మేళనానికి మండలంలోని పొరండ్ల, లక్ష్మీపూర్, అంతర్గాం, మోరపల్లి, నర్సింగాపూర్ గ్రామాలకు చెందిన రెడ్డి నాయకులు గురువారం పెద్ద ఎత్తున తరలివెళ్లారు.

నక్క విజయ్‌కి స్వాగతం పలికిన నాయకులు

ధర్మపురి : నియోజకవర్గ బీఎస్పీ అభ్యర్థిగా ఎంపికైన నక్క విజయ్‌కుమార్‌కు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా హైదరాబాద్ నుంచి వచ్చిన విజయ్‌కుమార్‌కు మండలంలోని రాయపట్నం నుంచి బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళి అర్పించారు. అనతరం ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు స్వామి, ప్రధాన కార్యదర్శి గంగాధర్, పలు మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులున్నారు.

పల్లిపట్టీలు పంపిణీ



పల్లిపట్టీలతో విద్యార్థినులు

కోరుట్ల: పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు పల్లి పట్టీలు పంపిణీ చేశారు. విద్యార్థులకు ఇప్పటికే రాగి జావ అందిస్తున్నామని పిల్లల్లో పోషకాహార విలువలు తగ్గుతున్నందున పల్లి పట్టీలు కూడా అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం భూపతి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన


పంపిణీకి సిద్ధంగా ఉన్న స్పోర్ట్స్ కిట్లు

ఇబ్రహీంపట్నం : మండలంలోని వేములకుర్తిలో శుక్రవారం ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు పర్యటించనున్నట్లు ఎంపీడీవో ప్రభు గురువారం తెలిపారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించి, స్పోర్ట్స్ కిట్లు, బతుకమ్మ చీరెలు పంపిణీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్నివర్గాల అభివృద్ధి


మాట్లాడుతున్న ఆది శ్రీనివాస్

కథలాపూర్(వేములవాడ): కాంగ్రెస్‌తోనే అన్నివర్గాల అభివృద్ధి అని ఆపార్టీ సీనియర్ నేత ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని సిరికొండ, కథలాపూర్ గ్రామాల్లో గడపగడపకూ కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాల గ్యారంటీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ. 500కే గ్యాస్ సిలిండర్‌తో పాటు ఇల్లులేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని తెలిపారు. అమలుకాని హామీలతో మభ్యపెడుతున్న బీఆర్‌ఎస్ పార్టీని తరిమికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు, ఎండీ అజీమ్, ఎండీ హఫీజ్, రేహన్, మ్యాదరవేని రాజు, జలందర్, అంజయ్య, హరిప్రసాద్, ధనుంజయ్ రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా 'ఉపాధి' పనులు



మాట్లాడుతున్న డీఆర్డీఏ పీడీ నరేశ్

జగిత్యాలరూరల్: ఉపాధిహామీ పనులు పారదర్శకంగా కొనసాగుతున్నాయని డీఆర్డీఏ పీడీ నరేశ్ అన్నారు. గురువారం మండలపరిషత్ రెండోవిడత సోషల్ ఆడిట్ తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 01.06.2021 నుంచి ఈఏడాది 3వ నెలవరకు మండలంలోని 29 పంచాయతీల్లో రూ.8.29 కోట్ల వేతనాలు, మెటీరియల్ కింద ఖర్చు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ పీడీ శివాజీ, ఎంపీడీవో రాజేశ్వరి, డీవీవో చెన్నయ్య, అంబుడ్స్‌మెన్ కృష్ణారెడ్డి, క్యూసీ రాజేంద్రప్రసాద్, ఎస్‌ఆర్‌పీ రాఘవులు, ఏపీవో గంగలక్ష్మణ్, ఈసీ మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధచూపాలి


మందులు అందిస్తున్న లక్ష్మీనరసింహారావు

కథలాపూర్: ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని వేములవాడ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. గురువారం మండలంలోని చింతకుంటలో చల్మెడ ఆనందరావు వైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. 500 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 70 మందికి మెరుగైన వైద్యం అవసరమున్నట్లు గుర్తించామని నిర్వాహకులు తెలిపారు. మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, జెడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీపీ జవ్వాజి రేవతి, ఎంపీటీసీలు బొడ్డు బాలు, కొండ ఆంజనేయులు, నాయకులు పాలెపు రాజేశ్, ఏజీబీ మహేందర్, ఎం.డీ ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్‌ను ఏర్పాటు చేయాలి

బుగ్గారం: మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ఏర్పాటు చేయాలని గ్రామాభివృద్ధి కోర్ కమిటీ అధ్యక్షుడు చుక్క గంగారెడ్డి మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు విన్నవించారు. కరీంనగర్‌లోని మంత్రి ఈశ్వర్ కార్యాలయంలో కలిసి బ్యాంకు లావాదేవీల కోసం రైతులు ధర్మపురికి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతురన్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

వృద్ధుని అదృశ్యం

జగిత్యాలక్రైం: జగిత్యాల రూరల్ మండలం చల్‌గల్ గ్రామానికి చెందిన అయిత వెంకన్న అనే వృద్ధుడు అదృశ్యమైనట్లు పట్టణ పోలీసులు తెలిపారు. వెంకన్న అనారోగ్యంతో ఈనెల 4న కరీంనగర్‌లో ఆస్పత్రికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి విద్యానగర్‌లోని తన సోదరి ఇంటి వద్ద బైక్ పార్క్ చేశాడు. బంధువుల సాయంతో జగిత్యాల కొత్తబస్టాండ్‌లో దిగాడు. అదే రోజు సాయంత్రం తన సోదరికి ఫోన్‌చేసి తాను అనారోగ్యంతో బాధపడుతున్నానని, బతకాలని లేదని చెప్పి ఫోన్ కట్‌చేశాడు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల ఇళ్లలో వెతికినా ఆయన ఆచూకీ లభించలేదు. వెంకన్న కుమారుడు అయిత నరేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై మన్మదరావు తెలిపారు.

వ్యక్తిగత శుభ్రతతోనే వ్యాధులు దూరం

కథలాపూర్: ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దరిచేరవని మండల వైద్యాధికారి సింధూజ అన్నారు. గురువారం మండలంలోని సిరికొండలో వైద్యశిబిరం నిర్వహించారు. సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. శిబిరంలో 108 మందికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారరికి కార్యక్రమంలో సర్పంచ్ గాండ్ల వీణ, వైద్యాధికారి రజిత, సీహెచ్‌వో సుగుణ, సూపర్‌వైజర్ భూషణ్, వైద్యసిబ్బంది శ్రీనివాస్, గంగ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

గోశాలలో పారాయణం



జగిత్యాలరూరల్: మండలంలోని తాటిపల్లి గ్రామ శివారులోని సురభి గోశాలలో ప్రారంభమైన భాగవత సప్తాహ పారాయణం గురువారం నాలుగో రోజుకు చేరుకుంది. మహిళలు గోశాలలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు పూటూరి అశోక్‌బాబు, రమాదేవి, ఓంకార్‌నాథ్, నవత పాల్గొన్నారు.